
తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
మంగళవారం
30 ఏప్రిల్ 2024
పేజీలు : 08

# కాంగ్రెస్ విజయానికి కృషి చేయాలి

**చేవెళ్ల అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి**

శేరిలింగంపల్లి, ఏప్రిల్ 29 (జనంసాక్షి) : శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని తద్వారా...చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గం గడ్డపై తప్పకుండా కాంగ్రెస్ విజయ బావుటాను ఎగరేసి తీరుతామని చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ మేరకు రాష్ట్ర ఎంబిసి డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ జేరిపాటి జైపాల్, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ వాలిదాస్ జగదీశ్వర్ గౌడ్ తో కలిసి సోమవారం నియోజకవర్గంలో పరిధి ఆల్విన్ కాలనీ లాస్ట్ బస్ స్టాప్ ఆవరణలో కాంగ్రెస్ శ్రేణులు ఏర్పాటు చేసిన ఎన్నికల ప్రచార కార్యక్రమానికి తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి తో పాటు రంజిత్ రెడ్డి తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మాట్లాడుతూ గత పదేళ్లుగా దేశాన్ని భారతీయ జనతా పార్టీ, తెలంగాణ రాష్ట్రాన్ని గులాబీ పార్టీ అన్ని మిగతా 2లో..





# జల సంరక్షణ కోసం ఎన్జీఓలకు శిక్షణ

- భూగర్భ జల విభాగం జలమండలి ఇంకుడు గుంతల ప్రత్యేక అధికారి సహాయ సంచాలకులు జాల సత్యనారాయణ

ఎల్బీనగర్, ఏప్రిల్29(జనం సాక్షి) : జల సంరక్షణ కోసం స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులకు ఒక్కరోజు శిక్షణ శిబిరాన్ని కుంట్లూర్ లోని గాంధీయన్ కళాశాలలో జలమండలి ఇంకుడు గుంతల ప్రత్యేక అధికారి భూగర్భ జల విభాగం సహాయ సంచాలకులు నిర్వహించారు. జల సంరక్షణలో భాగంగా జలమండలి నిర్వహిస్తున్న కార్యక్రమాలలో భాగంగా బహుళ అంతస్తు లలో నీటి వినియోగం వసతులు ఇంకుడు గుంతల నిర్మాణం, వాటి నిర్వహణ పద్ధతుల గురించి అధ్యయనం చేయడం కోసం 18 ఎన్జీవోస్ బృందాలను ఏర్పాటు చేసి నీటి ట్యాంకర్లను ఎక్కువగా వినియోగిస్తున్న ఇండ్లకు వెళ్లి బోర్ వెల్స్ ప్రజెంట్ స్టేటస్ డెప్త్ వాటి పనితీరు అదేవిధంగా ఇంకుడు గుంతలు నిర్వహణ గురించి వివరాలు సేకరిస్తూ ఇంకుడు గుంతల ప్రాముఖ్యత, వాటి మెయింటెనెన్స్ విధానాల గురించి స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు అవగాహన కల్పించడం జరుగుతుంది. అందులో భాగంగా గాంధీ జ్ఞాన్ ప్రతిష్ఠాన్, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, వినోబా డెవలప్మెంట్ సొసైటీ, మమత ఎడ్యుకేషనల్ సొసైటీ, మిగతా 2లో..

# మల్కాజ్‌గిరి బరిలో 22 మంది

- పరిశీలనలో 77 మంది అభ్యర్థుల నామినేషన్ లు తిరస్కరణ
- 37 మంది అభ్యర్థుల నామినేషన్లు ఆమోదం
- 15 మంది అభ్యర్థులు ఉపసంహరణ
- జిల్లా ఎన్నికల అధికారి గౌతమ్



మేడ్చల్ జిల్లా ప్రతినిది, ఏప్రిల్ 29 (జనంసాక్షి) : పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో మల్కాజ్గిరి నియోజకవర్గ స్థానానికి దాఖలైన నామినేషన్లను పరిశీలన (స్క్రూటీని) అనంతరం మల్కాజ్గిరి 114 మంది అభ్యర్థులు 177 నామినేషన్ దాఖలు చేయగా పరిశీలనలో 77 మంది అభ్యర్థుల నామినేషన్ లు తిరస్కరించగా, 37 మంది అభ్యర్థుల నామినేషన్లు ఆమోదించడం జరిగిందని, సోమవారం జరిగిన విత్ డ్రా లో 15 మంది అభ్యర్థులు ఉపసంహరించుకోగా, 22 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారని, ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థుల సమక్షంలో సింబల్ ల ను కేటాయించడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి గౌతమ్ తెలిపారు. ఎన్నికల బరి లో ఉన్న అభ్యర్థుల వివరాలు తెలుపనైనది. 1.పట్నం సునీత మహేందర్ రెడ్డి, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్, 2.ఈటల రాజేందర్, భారతీయ జనతా పార్టీ, 3.రాగిడి లక్ష్మారెడ్డి, భారత రాష్ట్ర సమితి 4.శీలం అనిత, బహుజన్ సమాజ్ పార్టీ 5.కొండా అప్పారావు,రాష్ట్ర సామాన్య ప్రజా పార్టీ, 6.చామకూర రాజయ్య అలియాస్ పిడికిలి రాజు, సోషల్ జస్టిస్ పార్టీ ఆఫ్ ఇండియా 7.జువ్వా ఫణికుమార్, జై భారత్ నేషనల్ పార్టీ 8.పెద్దపల్లి సందీప్, భారతీయ యువకుల దళం 9.బోయిన దుర్గాప్రసాద్ యాదవ్, ధర్మ సామాజ్ పార్టీ 10.నక్క యాదీశ్వర్, మిగతా 2లో..

# దేశం మరింత అభివృద్ధి చెందాలంటే బిజెపితోనే సాధ్యం

- ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అంటేనే దేశ అభివృద్ధికి గ్యారెంటీ
- కల్వకుర్తి నియోజకవర్గంలో పార్లమెంట్ ఎన్నికల విజయ సంకల్పయాత్ర
- బిజెపి ఎంపీ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్
- జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి



కడ్తాల్/తలకొండపల్లి ఏప్రిల్ 29 (జనంసాక్షి): ప్రపంచ దేశాలలోనే భారతదేశాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసిన ఘనత బిజెపి ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అని ఎంపీ అభ్యర్థి భరత్ ప్రసాద్ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి అన్నారు.తలకొండపల్లి మండల పరిధిలోని గట్టు ఇప్పలపల్లి మెదక్ పల్లి రాంపూర్ చంద్రదన తలకొండపల్లి పడకల్,కడ్తాల్ మండలంలోని రావిచెడు మక్తమాదారం కడ్తాల్ మండల కేంద్రంలో సోమవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సబ్బండ వర్గాలకు సంక్షేమ ఫలాలు,అభివృద్ధి మరింత జరగాలంటే బిజెపి బలపరిచిన నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్,ను ప్రజలంతా దీవించి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ,చిరు వ్యాపారాలు చేసుకునే వారికి ముద్ర యోజన ద్వారా 10 లక్షల వరకు ఉన్న రుణ సదుపాయాన్ని 20 లక్షల వరకు పెంచారన్నారు.ఆయుష్మాన్ భారత్ ద్వారా ప్రజలకు 5 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తున్నా రన్నారు.పేద ప్రజలకు అతి తక్కువ ధరలో జనరిక్ మెడిసిన్స్ అందుబాటులోకి తెచ్చారన్నారు.ఇన్ని చేస్తున్న మన మోడీ,నీ మరోసారి ప్రధానమంత్రి అయితే దేశం మరింత అభివృద్ధి పథంలో ఉంటుందన్నారు.నాగర్ కర్నూల్ పార్లమెంటు నుండి నన్ను గెలిపిస్తే అభివృద్ధికి సారధిగా ఉంటానన్నారు.ఈ ఎన్నికల ప్రచార మిగతా 2లో..

## ఎన్నికల సంఘం నియమనిబంధనలకు లోబడి
# రాజకీయ పార్టీలు వ్యవహరించాలి

● పరిశీలకులు డాక్టర్ ప్రియాంక శుక్లా

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 29 (జనంసాక్షి) : పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేందుకు రాజకీయ పార్టీ ప్రతినిధులు సహకరించాలని జనరల్ పరిశీలకులు డాక్టర్ ప్రియాంక శుక్లా అన్నారు. సోమవారం రోజున వీసీ మీటింగ్ హాల్లో పోలీస్ అబ్జర్వర్ డాక్టర్ రామేశ్వర్ సింగ్, వ్యయ పరిశీలకులు ధృవ్ భోళా, మనోజ్ అలోస్ లక్రా, జిల్లా ఎన్నికల అధికారి గౌతమ్ వివిధ రాజకీయ పార్టీ ల అభ్యర్థులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పార్టీ అభ్యర్థులకు ఎన్నికల విధి విధానాలు వివరించారు. జిల్లాలో ఫ్లయింగ్ స్క్వాడ్ టీములు పర్యవేక్షణ చేస్తుంటాయని తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున, రాజకీయ పార్టీలు అభ్యర్థులు చేసే ప్రతి ఖర్చును ఎప్పటికప్పుడు నమోదు చేయాలని అన్నారు. ఎంసిఎంసి సెల్ ద్వారా చెల్లింపు వార్తలను గుర్తించడం, ప్రచురణ ముందస్తు అనుమతి లేకుండా, ప్రకటనలు ప్రసారం చేయడం సంబంధిత అభ్యర్థి ప్రచార ఖర్చులో వాటిని లెక్కించడం జరుగుతుందని తెలిపారు. సోషల్ మీడియాలో అభ్యర్థుల రాజకీయ ప్రకటనలు వంటివి సకాలంలో ఆమోదిస్తూ మంజూరు చేయడం జరుగుతుంది అన్నారు. పోలీస్ పరిశీలకులు మాట్లాడుతూ.. అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల సంఘం నియమనిబంధనల కు లోబడి వ్యవహరించాలన్నారు. జిల్లాలో మోడల్ కోడ్ఆఫ్ కండక్ట్ ప్రకారం పార్టీల అభ్యర్థులు నడుచుకోవాలన్నారు. పార్టీలు అభ్యర్థులు ముందస్తుగా సువిధ యాప్ ద్వారా అనుమతులు తీసుకొని సమావేశాలు, ర్యాలీలు తీసుకొని నిర్వహించాలన్నారు. కరపత్రాలు, పోస్టర్లు, ఫ్లెక్సీలు, ముద్రించినట్లు ప్రింటర్, ప్రచురణ కర్తలు ఎన్నికల ప్రాతినిధ్యం చట్టం ప్రకారం నిబంధనలు పాటించాలన్నారు. సువిధ యాప్ 24 గంటలు అందుబాటులో ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ, రాజకీయ పార్టీ అభ్యర్థులు పాల్గొన్నారు.

## మణికొండలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సతీమణి ప్రచారం



రాజేంద్రనగర్, ఏప్రిల్ 11 (జనం సాక్షి) : మణికొండ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం శివపురి కాలనీలో ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో విచ్చేసిన టిటిడి బోర్డు మెంబర్ సీతా రంజిత్ రెడ్డి, స్థానిక మున్సిపల్ చైర్మన్ రాజేంద్రనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కస్తూరి నరేందర్‌లు కలిసి కాంగ్రెస్ ప్రకటించిన 6 గ్యారంటీ లతో పాటు కాంగ్రెస్ అధిష్ఠానం 5 న్యాయ సంక్షేమ అభివృద్ధి పథకాలను గడపగడపకు వెళ్లి వివరించి హస్తం గుర్తుకు ఓటు వేయాలని కరపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జితేందర్, స్థానిక కౌన్సిలర్ యాలాల లావణ్య నరేష్ , కౌన్సిలర్ పురుషోత్తం, లక్ష్మీనారాయణ, కో ఆప్షన్ సభ్యులు అహ్మద్ షా ఖాన్, వర్కింగ్ ప్రెసిడెంట్ కిరణ్ కుమార్, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ సతీష్ , ఉపాధ్యక్షులు మహేష్ రెడ్డి , శ్రీనివాస చారి , సాయి రెడ్డి, రాజు, శరత్, ఇందిరా, ప్రభావతి, సావిత్రి, రమాదేవి , మాధవి పాల్గొన్నారు.

## ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లకు చల్లటి జ్యూస్ పంపిణీ



హైదరాబాద్, ఏప్రిల్ 29 (జనంసాక్షి) : మండుతున్న వేసవిలో అనేక ఇబ్బందులను ఎదుర్కొంటూ విధులు నిర్వహిస్తున్న ఆర్టిసి డ్రైవర్లు, కండక్టర్లు, ఎండ వేడికి ఇబ్బంది పడుతున్న పాదచారులు, వాహనదారులకు చల్లటి జ్యూస్ ను అందించాము. మండుటెండను సైతం లెక్కచేయకుండా సామాజిక సేవలను నిర్వహిస్తున్న స్మై ఫౌండేషన్ కు ఆర్టిసి సిబ్బంది అభినందనలు తెలియజేస్తూ, చల్లటి జ్యూస్ ను అందించినందుకు కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ డాక్టర్. వై. సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఓ.పావని, సభ్యులు శుభం, హరీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను గెలిపిద్దాం

● రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్



రాజేంద్రనగర్, ఏప్రిల్ 29 (జనం సాక్షి) : 6 గ్యారెంటీ ల మోసంతో ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీని పార్లమెంటు ఎన్నికల్లో నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని తిరిగి మళ్లీ టిఆర్ఎస్‌ను గెలిపిస్తే పూర్వవైభగా పార్టీ సంతరించుకుంటుందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు. మణికొండ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పది సంవత్సరాలుగా టిఆర్ఎస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, మరి ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసిందని, రాష్ట్రంలో కరెంటు కోతలు, తాగు సాగునీరు ఎద్దడి మొదలైందని ప్రజల నుండి తీవ్రమైన వ్యతిరేకత ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి వచ్చిందని అన్నారు.. నాయకులు కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి బి ఆర్ ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించే దిశగా పనిచేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు.. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ నియోజకవర్గం ఇన్చార్జి పురుషోత్తం , మాజీ ఎంపీపీ మల్లేష్ , ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి , వి.అనిల్, టిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ శాఖ అధ్యక్షులు బుదోళ్ల శ్రీరాములు, కౌన్సిలర్లు కావ్య, శైలజ, అధ్యక్షురాలు పి.రుపరెడ్డి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేశ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిన మహిళలు

● రంగవల్లిలో పాల్గొన్న కొండా సంగీతారెడ్డి



వికారాబాద్ (జనం సాక్షి) : వికారాబాద్ పట్టణంలోని రాజీవ్ గృహకల్ప, రామయ్య గూడ ఎంఐజీ ప్రాంతాల్లో నిర్వహించిన ముగ్గుల కార్యక్రమంలో కొండా సంగీతా రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండా సంగీతారెడ్డి మాట్లాడుతూ భారతీయ సంస్కృతీ, సాంప్రదాయాలను కాపాడడంలో మహిళల పాత్ర అమూల్యమైనదని అన్నారు. కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారికి చేవెళ్ల ప్రాంతంపై ఎనలేని అభిమానమని, అందుకే ఆయన నిత్యం ప్రజా సేవలోనే ఉంటారని ఆమె చెప్పారు. మే 13న జరగనున్న పోలింగ్ లో మహిళంతా పెద్దసంఖ్యలో పాల్గొని కమలపువ్వు గుర్తుకు ఓటు వేసి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కొండా సంగీతారెడ్డి సూచించారు. ఆమె వెంట వికారాబాద్ బీజేపీ నేత మాధవరెడ్డి, పలువురు మహిళా మోర్చా నాయకురాళ్లు, కార్యకర్తలు ఉన్నారు.

## జల సంరక్షణ కోసం ఎన్జీఓలకు శిక్షణ

సేవ్ ఎర్త్ ఫౌండేషన్ లు ఈ అధ్యయన కార్యక్రమంలో జలమండలి ఆదేశాలతో పనిచేయడం జరుగుతుంది. అందులో భాగంగా ఆయా సంస్థల వాలంటీర్లకు ఒక్కరోజు శిక్షణ శిబిరాన్ని కుంట్లూరులోని గాంధియన్ బీఈడీ కళాశాల లో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి జలమండలి సహాయ సంచాలకులు భూగర్భ జలవిభాగం ఇంకుడు గుంతల ప్రత్యేక అధికారి జాల సత్యనారాయణ విచ్చేసి స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు వాలంటీర్లకు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఇంకుడు గుంతల పై అవగాహన కల్పిస్తూ రూఫ్ టాప్ పై నుండి వచ్చే వర్షపు నీటిని కొంతమంది ఎన్జీఓ లు ట్యాంకు నిండిన మిగిలిన వర్షపు నీటిని మొక్కలు కు సర ఫరా చేసి కాపాడు తున్నారు.

## ఎన్ ఎమ్ ఆర్ ఆశ్రిత్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 29 (జనం సాక్షి) : తుర్క యంజాల్ మున్సిపాలిటీ తుర్క యంజాల్ లోని కమ్మగూడ శుభాష్ నగర్ కాలనీ లోని ఎన్ ఎమ్ ఆర్ ఆశ్రిత్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు , 75 ఫ్లాట్స్ లో సుమారు 450 మంది ఇళ్లలో నివాసం ఉన్నారు దీనికి సంబంధించి నిన జరిగిన జనరల్ బాడీ మీటింగ్ లో తమ నూతన కార్యవర్గం ఎంపికయింది , దీనిలో భాగంగా అధ్యక్షులుగా పండిత్ రావ్, ఉపాధ్యక్షులుగా సుదర్శన్ రెడ్డి,ప్రధాన కార్యదర్శిగా , ఐ దత్త కార్తికేయ, ట్రెజరీ గా , మెరుపుల మధు, శ్రీకర్ జాయింట్ సెక్రెటరీ గా ఎన్నుకున్నారు , ఈ కార్యవర్గ సభ్యులు రానున్న ఒక సంవత్సరం పాటు తమ బాధ్యతలను నిర్వర్తిస్తారు.

# కాంగ్రెస్ విజయానికి కృషి చేయాలి

రంగాలుగా పిల్చిపి చేయడం జరిగిందన్నారు. కేంద్రంలో మేక వన్నె పులి మోదీ, రాష్ట్రంలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ రూపంలో ఉన్న ఓ గజదొంగ రెండు దఫాలుగా పాలించి తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల్లో నిట్టనిలువునా ముంచడం జరిగిందని, తెలంగాణ ప్రజల జీవితాలతో చెలగాటమాడిన కసాయి అని రంజిత్ రెడ్డి తదితరులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని, అస్తిత్వాన్ని నిలబెట్టగలిగిన ఏకైక పార్టీ కాంగ్రెస్ అని, రానున్న ఎన్నికలలో చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గాన్ని అత్యధిక మెజార్టీతో గెలిపించడం ద్వారా కేంద్రంలోని రాహుల్ గాంధీకి, సోనియా గాంధీకి బహుమానంగా అందించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదరాభిమానాలతో శేరిలింగంపల్లికి ప్రత్యేక నిధులను కేటాయింపజేయడంద్వారా నియోజకవర్గ అభివృద్ధి, శేరిలింగంపల్లి ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తామని రంజిత్ రెడ్డి, వాలిదాసు ధీమాను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ భాను ప్రసాద్, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ పెద్దలు, కంటెస్టెడ్ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ ఇన్చార్జులు, మైనారిటీ సోదరులు, మహిళా సోదరీమణులు, యువ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, సేవాదళ్ నాయకులు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేశం మరింత అభివృద్ధి చెందాలంటే బిజెపితోనే సాధ్యం

కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర కోశాధికారి నీలకంఠం పాండు,తలకొండపల్లి బిజెపి మండల అధ్యక్షులు రవి గౌడ్,కల్వకుర్తి బీజేవైఎం అధ్యక్షుడు పద్మ అనిల్,చంద్రధన మాజీ సర్పంచ్ బక్కి కుమార్,రాంపూర్ మాజీ సర్పంచ్ శ్రీనివాస చారి,పాండు ప్రసాద్,ఈసారి శ్రీకాంత్,కాకి వినోద్,తలకొండపల్లి ఎంపిటిసి హేమరాజు,పోతుగంటి మహేష్,బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు,మాజీ సర్పంచులు,ఎంపీటీసీలు,ప్రజలు పాల్గొన్నారు.

## మల్కాజ్‌గిరి బరిలో 22 మంది

తెలంగాణ పబ్లికన్ పార్టీ11. నర్రా సుఖేందర్ రెడ్డి, విద్యార్థుల రాజకీయ పార్టీ 12.కంటే సాయన్న, స్వతంత్ర అభ్యర్థి 13.చిరిపిరెడ్డి రమేష్, స్వతంత్ర అభ్యర్థి, 14.దొంతుల భిక్షపతి స్వతంత్ర అభ్యర్థి, 15.పెసరి కాయల పరీక్షిత్తురెడ్డి, స్వతంత్ర అభ్యర్థి 16.బంజపల్లి సుధారాణి స్వతంత్ర అభ్యర్థి 17.మౌతం సంపత్, స్వతంత్ర అభ్యర్థి 18.రాజేష్ మిశ్రా శివ్, స్వతంత్ర అభ్యర్థి 19.తల్లాడ వెంకటేశ్వర్లు స్వతంత్ర అభ్యర్థి 20.పెండ్యాల శేష సాయి వరప్రసాద్, స్వతంత్ర అభ్యర్థి 21.భారత సుదర్శన్, స్వతంత్ర అభ్యర్థి 22.ఆర్.సురేందర్ సింగ్, స్వతంత్ర అభ్యర్థి. బరిలో ఈ అభ్యర్థులు ఉన్నారని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.

# మోడీ పాలనాలో అన్ని రంగాలో భారత్ అభివృద్ధి

### రిజర్వేషన్‌లు రద్దు చేయం
### ఈటల రాజేందర్

**ఎల్బీ నగర్ ఏప్రిల్ 29(జనం సాక్షి)**

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్, కొప్పుల నర్సింహ్మా రెడ్డి నేతృత్వంలో మన్సూరాబాద్ డివిజన్, చంద్రపురి కాలనీ సీనియర్ సిటిజన్ బిల్డింగ్ ఆవరణలో వివిధ కాలనీల సంక్షేమ సంఘం నాయకులతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బిజెపి మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటెల రాజేందర్ దేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతున్న విషయాలను, రాష్ట్రంలో మోసపూరిత వాగ్దానాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న తీరునుఈటల వివరించారు. మీ అమూల్యమైన ఓటు కమలం పువ్వు గుర్తుకు వేయాలని ఈటల అన్నారు. ఈ సందర్భంగా



వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పాలకమండలి ఎటువంటి మచ్చ లేకుండా పరిపాలిస్తుందని, దేశంలో ఎన్నో సంస్కరణలకు పెద్దపీట వేయడం జరిగిందని, ఎన్నో ఏళ్ల తరబడి మగ్గుతున్న 370 ఆర్టికల్, అయోధ్య రామమందిర నిర్మాణం, అన్ని వర్గాల ప్రజలకు సరైన పాలన, ప్రపంచ దేశాలు సైతం గౌరవింపబడే మార్పు దేశ ప్రధాని నరేంద్ర మోడీ తెచ్చారని అన్నారు. మళ్లీ భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ కావాలని అందులో భాగస్వామిగా మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గం నుండి తనను గెలిపించాలని ఈటెల రాజేందర్ కోరారు. కరోనా సమయం లో అందరికి ఉచిత తంగా వాక్సిన్ అందచేయడం ఎనబాయ్ కోట్ల పేదలకు ఉచిత అంగా రేషన్ పంపిని చేయడం. జ్జరుగుతుందని అన్నారు. రిజర్వేషన్‌లు రద్దు చేస్తున్నాడని తప్పుడు ప్రచారం కాంగ్రెస్ చేయడం తగదని అన్నారు. రిజర్వేషన్ లు ఎస్‌సిలకు బీసీలకు ఎస్‌టీలకు ఇంకా రిజర్వేషన్‌లు పెంచి ప్రభుత్వ ము కేంద్రం ప్రభుత్వం అని వారు అన్నారు ఇబీఃఎ లకు పది శాతం రిజరేవేషన్ ఇచ్చిన దని వారు పేరుకొన్నారు. నియోజకవర్గం అభివృద్ధి చేయడం లో ముందు ఉంటాం. కార్యక్రమంలో బిజెపి రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి, కొత్త రవీందర్ గౌడ్, వివిధ కాలనీల సంక్షేమ నాయకులు పాల్గొన్నారు.

# మేడేను విజయవంతం చేయండి

**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 29 (జనం సాక్షి)**




మే డే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ ఏఐటీయూసీ నాయకులు సోమవారం షాపూర్ నగర్ లోని కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసి పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ నాయకులు మాట్లాడుతూ కార్మికుల రాజ్య స్థాపనే ధ్యేయంగా కలిసికట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు. 8 గంటల పని దినాన్ని అమలు పరచుకునేందుకు మేడే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్మికుల కనీస వేతనం 24 వేల రూపాయలను సాధించుకోవడం కోసం కార్మికుల ఐకమత్యాన్ని చాటి చెప్పాలని పిలుపునిచ్చారు. ప్రపంచ దేశాలలో ప్రతీ కార్మికుడు పాల్గొనే ఏకైక కార్యక్రమం మే డే అని ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్క కార్మికులు తన బాధ్యతగా తీసుకొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యేసురత్నం, సిపిఐ కార్యదర్శి ఉమా మహేష్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు స్వామి, కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సరీలో మొక్కలు ఎండిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 29(జనం సాక్షి)**



వేసవిలో గ్రామాల్లో ఉన్న నర్సరిల్లో మొక్కలు ఎండిపోకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని యాచారం మండలాధికారి నరేంధర్ రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని కుర్మిద్ద గ్రామంలో అయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో ఎండ తీవ్రత బాగా ఉంది. ఉదయం వేళల్లో వెళ్లి పనులు చేయాలని అన్నారు. కొలతల ప్రకారం పనులు చేయించాలని అన్నారు. పని అడిగిన ప్రతి కూలీలకి పని కల్పించాల్సిన బాధ్యత మనపై ఉందని అన్నారు. చేసే పనులు నాణ్యతగా ఉండాలని అన్నారు. వడ దెబ్బ తగులకుండా తగిన జాగ్రత్తలు తీసుకొవాలని అన్నారు . ఉదయం చెళల్లో పనులు చేయడం ద్వారా వద్ద దెబ్బ రాకుండా ఉంటుందని అన్నారు. ఈ విషయాన్ని కూలీలకు అవగాహన కల్పించాలని అన్నారు. వన నర్సరీలు ఎండిపోకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఎండాకాలం కావడం వల్ల భూగర్భజలాలు అడుగంటి పోతున్నాయి మొక్కలు ఎండిపోకుండా తగిన ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని అన్నారు. వర్షాకాలం వరకు మొక్కలను కాపాడాలన్నారు. గ్రామ పంచాయతీ రికార్డులను తప్పకుండా రాయాలని అన్నారు. రికార్డుల నమోదులో ఏలాంటి తప్పులున్న సహించేదిలేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎపిఒ లింగయ్య, పంచాయతీ కార్యదర్శులు, పాల్గొన్నారు.

# అభివృద్ధి కోసం కాంగ్రెస్‌ను గెలిపిద్దాం

**రాజేంద్రనగర్, ఏప్రిల్ 29(జనం సాక్షి)**



పార్లమెంట్ ఎన్నికల్లో మతతత్వ పార్టీ అయిన భాజపా పార్టీని చిత్తుగా ఓడించి డిపాజిట్లు కూడా రాకుండా చేయాలని రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కోరని బాల్ రాజ్ అన్నారు. సోమవారం సర్కిల్ పరిధిలోని బుద్వేల్ గ్రామములో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ మేరకు ప్రతి గడపకు వెళ్లి 6 గ్యారంటీ పథకాలు అమలుపై వివరించారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం అభివృద్ధి కోసం కాంగ్రెస్ చేతి గుర్తుకు ఓటు వేసి ఎంపీ రంజిత్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింటికి తిరిగి కరపత్రాలను అందించి ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో, రాజేంద్రనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొక్క ప్రభాకర్ రెడ్డి, బుద్వేల్ విలేజ్ ప్రెసిడెంట్ కోరని శ్యాం, రాజేంద్రనగర్ ప్రెసిడెంట్ శ్రీకాంత్, మాజీ కౌన్సిలర్ కోరని దయానంద్, కోరని నరేందర్, కోరని పాండు, పెంద్యాల శ్రీధర్, శివరాంపల్లి విలేజ్ అధ్యక్షుడు ప్రవీణ్ యాదవ్, సిహెచ్ అమర్నాథ్, మహిళ నేతలు ఉమామహేశ్వరి, గుంటి ఝాన్సీ, ఇతర కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేశ అభివృద్ధి భాజపాతోనే సాధ్యం

- **బిజేపికి పెరుగుతున్న అధరణ చూసి కాంగ్రెస్ బిఆర్ఎస్ విషప్రచారం**
- **బిజెపి కేంద్రంలో 400 స్థానాలు రాష్టంలో 15 ఎంపీ స్థానాలు కైవసం పక్కా**
- **బిజెపితోనే దేశ భవిష్యత్తు ముడిపడి ఉంది**
- **బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుల్ల వీరేదర్ గౌడ్**

**తాండూరు ఏప్రిల్ 29(జనంసాక్షి)**



భారతీయ జనతా పార్టీకి రోజు రోజుకు ప్రజల నుండి వస్తున్న ఆదరణ చూసి కాంగ్రెస్ మరియు బిఆర్ఎస్ పార్టీలు విష ప్రచారం చేస్తున్నాయని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుల్ల వీరేందర్ గౌడ్ పేర్కొన్నారు. సోమవారం తాండూరు పట్టణంలోని దుర్గాగార్డేన్స్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుల్ల వీరేదర్ గౌడ్ మాట్లాడుతూ చేవేళ్లపార్లమేంట్ గడ్డ పై భారతీయ జనతా పార్టీ జెండా ఎగుర వేస్తామని ధీమా వ్యక్తం చేశారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వస్తుందని రాష్ట్రంలో 15 ఎంపీ సీట్లను బిజెపి కైవసం చేసుకోబోతుందని తెలిపారు. దేశఅభివృద్ధి కేవలం బిజెపి పార్టీతోనే సాధ్యమని అన్నారు. యువత బిజెపి వైపు మొగ్గు చూపుతున్నారని తెలిపారు .కాంగ్రెస్. బిఆర్ఎస్ పార్టీ లు విషప్రచారాని తెరలేపారనిదుర్బుద్ధి దురాలచనకు కాంగ్రెస్ పునుకుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అమలు కాని పథకాలతో ప్రజలను మభ్య పెట్టేందుకు ప్రయత్నిస్తుందని విమర్శించారు. మైనార్టీలకు చేరువైయేందుకు ఎమ్మెల్యే మనోహార్ రెడ్డి టోపీలు దరించి ప్రార్ధనలు చేస్తున్నారు. ముస్లిం మహిళలు కూడా బిజేపికి మద్దత్తు ఉన్నారని తెలిపారు. ప్రజల సమస్యలను వదిలి మతాలపేరుతో కాంగ్రెస్ లేనిపోని ఆరోపణలు తగదన్నారు.బిఆర్ఎస్ పార్టీపై మాట్లాడి సమయంవృధా ఎందుకన్నారు. మోదీతోనే దేశభవిశ్యత్తు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు యూ. రమేష్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ ముదిరాజ్, అసెంబ్లీ కన్వీనర్ రజనీ,వర్క్ షాప్ ఇన్చార్జి అశోక్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు బాలి శివకుమార్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అంతారం లలిత, తాండూర్ నియోజకవర్గం ప్రభారి పడకులా బాల్ రాజు, జిల్లా అధికార ప్రతినిధి జుంటిపల్లి వెంకట్, నాలుగు మండలాల అధ్యక్షులు ఇంచర్జీలు, సీనియర్ నాయకులు, బూత్ అధ్యక్షా కార్యదర్శుల తదితరులు పాల్గొన్నారు.

# ముచ్చటగా మూడోసారి ప్రధాని నరేంద్ర మోడీ

### చేవెళ్ల పార్లమెంట్ బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి

**వికారాబాద్ రూరల్ ఏప్రిల్ 29 (జనం సాక్షి)**

ముచ్చటగా భారతదేశానికి నరేంద్ర మోడీ నాయకత్వంలో ప్రధానమంత్రి పదవి చేపట్టడం ఖాయమని దేశ ప్రజలందరూ నరేంద్ర మోడీని కోరుకుంటున్నారని ఈసారి ఎన్‌డి ఏ హయంలో 400 స్థానాలు ఖాయమని చేవెళ్ల బిజెపి పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు సోమవారం వికారాబాద్ పట్టణంలోని కొండ బాలకృష్ణారెడ్డి గార్డెన్‌లో జిల్లాస్థాయి భారతీయ జనతా పార్టీ యువ మోర్చా కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లో పేరు ప్రతిష్టలు సంపాదించిన మహోన్నత వ్యక్తి నరేంద్ర మోడీ అని కొనియాడారు. కరోనా సమయంలో దేశ ప్రజలందరికే కాకుండా ప్రపంచ స్థాయిలో వ్యాక్సులు సరఫరా చేసి ప్రపంచ దేశాల్లో సైతం పేరు ప్రతిష్టలు సంపాదించుకున్నారని ఆయన అన్నారు నిరుపేదలందరికీ ఉచిత రేషన్ బియ్యం సరఫరా చేసి పేద ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకున్న నరేంద్ర మోడీని ప్రజలు ఎన్నటికీ మరువని ఆయన అన్నారు. భారతీయుల కాంక్ష రామ మందిరం నిర్మాణం చేపట్టి పూర్తి చేసిన ఘనత మన బిజెపి ప్రభుత్వానికే దక్కిందన్నారు. బిజెపి చేసిన అభివృద్ధి పనులను చూసి చేవెళ్ల నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీకి బూత్ స్థాయిలో కార్యకర్తలు కష్టపడి భారీ మెజార్టీ సాధించి పెట్టాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే జిల్లా బిజెపి అధ్యక్షులు కె ఎస్ రత్నం, మాధవరెడ్డి, సీనియర్ నాయకులు వడ్ల నందు, శివరాజ్, కొండ విశ్వజిత్ రెడ్డి, జిల్లా యువ మోర్చా అధ్యక్షుడు సాయి చరణ్, రెడ్డి భుజంగ రెడ్డి, ఆశిరెడ్డి, మహేందర్, జిల్లాలోని అన్ని మండలాల్యామోర్చా అధ్యక్ష కార్యదర్శులు బిజెపి అభిమానులు సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





## మతి భ్రమించి మాట్లాడుతున్న బిఆర్ఎస్ నాయకులు

**శామీర్ పేట్ ఏప్రిల్ 29 (జనం సాక్షి)**

కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి ని చూసి ఓర్వలేక బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మతి భ్రమించి మాట్లాడుతున్నారని ఎంసి పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింలు యాదవ్ అన్నారు. సోమవారం బిఆర్ఎస్ నాయకులు చేసిన ఆరోపణలపై మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ..వేసవి కాలంలో రైతు బోరు ఎండిపోయి వరి ఎండిపోతే కరెంటు లేక ఎండి పోయిందని బిఆర్ఎస్ నాయకులు అసత్య ప్రచారం చెయ్యడం సిగ్గు చేటన్నారు. సొసైటీ చైర్మన్ మధుకర్ రెడ్డి సోయిలేక మాట్లాడు తున్నారని ఏద్దేవా చేశారు. మళ్ళీ కాంగ్రెస్ ప్రభుత్వం పై అబండాలు వేస్తే నాలుక కోస్తామని హెచ్చరించారు.ప్రజలు తిరస్క రిస్తేనే బిఆర్ఎస్ ప్రతి పక్షంలో ఉన్నారని గుర్తుంచుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై లేనిపోని నిందలు వేస్తే ప్రజలతోనే ప్రతి పక్ష హెూదా కూడ ఉండ కుండా చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో నాయకులు వైస్ ఎంపీపీ శ్రీని వాస్ రెడ్డి, లక్ష్మారెడ్డి, విష్ణు గౌడ్, యాదగిరి, నవీన్, జెరరిపోతుల నర్సింలు, వేణు గోపాల్,తదితరులు పాల్గొన్నారు.



## మంబాపూర్‌లో సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త అనారోగ్యంతో మృతి

### పరామర్శించిన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

**తాండూరు ఏప్రిల్ 29(జనంసాక్షి)**

పెద్దేముల్ మండలం మంబాపూర్‌లో ఆదివారం సీనియర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త, సిరగల్ల నర్సింలు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతు హైదరాబాదులోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించారు.ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి సోమవారం మంబాపూర్ లోని మృతుని నివాసంలో కటుంబ సభ్యుల ను పరామర్శించి మృతుని కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెనుక పెద్దేముల్ జడ్పిటిసి దారాసింగ్, సాయిని నారాయణరెడ్డి, సాయిని శ్రీనివాస్ రెడ్డి, ఎండి మెఫుస్, కార్యకర్తలు,గ్రామస్తులు , తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన బీసీ సంఘాల జేఏసీ చైర్మన్ ఒరుగంటి వెంకటేశం గౌడ్

**ఎల్బీనగర్ ఏప్రిల్ 29 (జనం సాక్షి)**




గాంధీ భవన్‌లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, చేరికల కమిటీ చైర్మన్ జగ్గారెడ్డి, మధు యాష్కీ సమక్షంలో సోమవారం నాడు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.ఈ సందర్భంగా ఒరుగంటి వెంకటేశం గౌడ్ మాట్లాడుతూ తన సొంత గూటికి చేరడం ఆనందంగా ఉందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన నచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.కాంగ్రెస్ పార్టీలోనే ప్రజాస్వామ్యం ఎక్కువ ని,బడుగు ,బలహీన వర్గాలకు సామాజిక న్యాయం జరుగుతుందని, రాజకీయ అవకాశాలు ఎక్కువ వస్తాయని నమ్మి తిరిగి కాంగ్రెస్‌లో చేరానని అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘాల రాష్ట్ర నాయకులు నల్లేంకి ధన్ రాజ్ గౌడ్ ,జాంగా రెడ్డి తదితరులు హాజరయ్యారు.

# జోరుగా పార్లమెంట్ ఎన్నికల ప్రచారం

### బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థినీ అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

**బషీరాబాద్, ఏప్రిల్ 29 (జనం సాక్షి)**



పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లో మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి మాట్లాడుతూ కారు గుర్తుకు ఓటు వేసి కాసాని జ్ఞానేశ్వర్‌ని భారీ మెజారిటీ తో గెలిపించాలని మండల పరిధిలోని నీళ్ళ పల్లి,మైల్వార్, దామర్ చేడ్ బషీరాబాద్, జీవన్గీ పలు గ్రామంలో స్ట్రీట్ కార్నర్ మీటింగ్ లో తెలిపారు.అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ అబద్ధాలు చెప్పి అధికారంలో వచ్చింది.చీకటి రోజులు పోవాలంటే కారు గుర్తుకు ఓటు వెయ్యాలి. కాంగ్రెస్ నాయకులు గ్రామాలకు వస్తే 6 గ్యారెంటీలపై నిలదీసి అడగండి,బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు ఓటు వేసి మీ ఓటు వృథా చేసుకోవద్దు అన్ని మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి సభలో చెప్పారు.ఈ కార్యక్రమంలో జడ్పి వైస్ చైర్మన్,జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజు గౌడ్,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నర్సిరెడ్డి (రాజు పటేల్), వైస్ ఎంపీపీ అన్నపూర్ణ, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సికిందర్ ఖాన్,రుక్మా రెడ్డి, అనంతయ్య, పాండురంగా రెడ్డి,మునీందర్ రెడ్డి, అశోక్ గౌతమ్,రవీందర్ సింగ్ తన్వర్, రాజురెడ్డి,గోపాల్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, వెంకటయ్య గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, సుదర్శన్, మధు గౌడ్, హన్మంత్ రెడ్డి, వెంకటయ్య,నవీన్ రెడ్డి, తాయేర్ తదితరలు పాల్గొన్నారు.

## ముగిసిన మల్లికార్జున స్వామి ఆలయ ప్రారంభోత్సవ ఉత్సవాలు

**ఇబ్రహీంపట్నం,ఏప్రిల్ 29(జనం సాక్షి)**



యాచారం మండల పరిధిలోని నజ్దిక్ సింగారం గ్రామంలో గత నాలుగు రోజులుగా మల్లికార్జున స్వామి ఆలయ ప్రారంభోత్సవం దుజస్తంభారోవణ బోనాల ఉత్సవాలు సోమవారంతో ముగిశాయి. గ్రామంలో గొల్ల కేతమ్మ శ్రీ భ్రమరాంభా సమేత శ్రీమల్లన్న స్వామి శ్రీ ఎల్లమ్మ దేవత శ్రీ చౌడమ్మ దేవతల విగ్రహ ప్రతిష్ఠా మహెూత్సవంలో భాగంగా చివరి రోజు మల్లన్న స్వామి కళ్యాణం జరిపించటం జరిగింది. ఆదివారం రాత్రి గ్రామంలో మల్లన్న స్వామి బోనాల ఉత్సవాల్లో భాగంగా సాంస్కృతి కార్యక్రమాలు చేపట్టి గ్రామంలో భారీ ఎత్తున ఉత్సవాలు నిర్వహించారు. వివిధ గ్రామాల నుండి భక్తులు విచ్చేసి బోనాలను తిలకించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ అరుణమ్మ పాండురంగారెడ్డి, బీజేవైఎం ఇబ్రహీంపట్నం అసెంబ్లీ కన్వీనర్ వన్నవాడ రవీందర్ రెడ్డి ,ఉపసర్పంచ్ వరప్రసాద్ రెడ్డి, లక్ష్మణ్ ,జంగయ్య యాదవ్, రాజు యాదవ్, శ్రీశైలం యాదవ్, మాధవ చారి, జగదీష్, దార గణేష్ నందు ,గణేష్, చిత్తారి, పవన్, సాయి, శివ, యాదవ సంఘం నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## శామీర్ పేట్‌లో ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ శ్రేణులు



**శామీర్ పేట్ (జనం సాక్షి)**

శామీర్ పేట్‌లో జోరుగా కాంగ్రెస్ ప్రచారం జరుగుతోందని, ప్రజల అనూహ్య మద్దతు లభిస్తోందని సీనియర్ ఉద్యమ కారులు మహ్మద్ అఫ్జల్ ఖాన్ అన్నారు. సోమవారం శామీర్ పేట్‌లో మల్కాజ్ గిరి ఎంపి అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డిని అత్యదిక మెజారిటీతో గెలిపించాలని నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు.. ఒక మండలంతో పాటు మెడ్చల్ జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజలలో ఒక మంచిఅవగాహన వచ్చిందని, తప్ప కుండా మల్కాజ్ గిరి ఎంపిగా సునీత మహేందర్ రెడ్డి గెలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వైయస్ శంకర్ గౌడ్, మాజీ సర్పంచ్ బత్తుల కిషోర్ యాదవ్, మహ్మద్ అఫ్జల్ ఖాన్,ఎంపిటిసి డపు సాయి బాబా, మహేందర్ యాదవ్, కుమ్మరి వెంకటేష్,ఎమ్ ఆంజనేయులు, వంగ నర్సింహా రెడ్డి,సోనీ, అరుణ్ కుమార్, మేడి దాస్,వలపు ఎల్లం, బుర్క వెంకటేష్, బాల్ రాం, బుర్క నర్సింగ్ రావు, బాబు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ల అబ్యర్థి రంజిత్ రెడ్డిని సన్మానించిన నర్సింహా చారి

**మొయినాబాద్, ఏప్రిల్ 29,(జనం సాక్షి):**



సోమవారం చేవెళ్ల పార్లమెంట్‌లో కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డినీ గెలిపించాలని ఎంకపల్లిలో వికలాంగులు, వితంతువులు, వృద్దులు, ఒంటరి మహిళలు, కల్లు గీత, చేనేత కార్మికులు పెరిక కులస్తులు సభ వికలాంగుల ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ విజయ సంకల్ప యాత్ర -2 పార్లమెంట్ కి వచ్చిన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం స్టేట్ జనరల్ సెక్రటరీ వీ.నరసింహ చారీ ఆధ్వర్యంలో జరిగింది



## కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థినీ భారీ మెజారిటీతో గెలిపించుకుందాం

**బషీరాబాద్, ఏప్రిల్ 29 (జనం సాక్షి)**

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి నీ పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని వివిధ గ్రామాలలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు జోరుగా ప్రచారం కొనసాగించారు. అదేవిధంగా నేడు గ్రామంలో పెద్ద ఎత్తున గడపగడపకు ప్రచారంలో హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కరుణ అజయ్ ప్రసాద్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కలాల్ నర్సిములు గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్యనారాయణ రెడ్డి,వెంకటేష్ మహారాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మన్ రావు,శంకర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ నరేష్ వాల్మీకి, శ్రీహరి, విష్ణువర్ధన్ రెడ్డి, విశ్వనాథ్ రెడ్డి, చందర్ నాయక్, సింగ్ శాంతి బాయి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## బాలాపూర్‌లో శ్రీరాములు ప్రచారం

**మహేశ్వరం, ఏప్రిల్ 29(జనం సాక్షి)**

బడంగ్ పేట కార్పొరేషన్ బాలాపూర్ లో బీజేపీ శ్రేణులు ప్రచారం నిర్వహించారు. అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేశారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అందెల శ్రీరాములు యాదవ్... బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వరరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమం లో బడంగ్ పేట కార్పొరేషన్ బీజేపీ నాయకులు పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నవారు శ్రీనివాస్ రెడ్డి, జీఎస్ జోరాల ప్రభాకర్, కొంతం ప్రకాష్ రెడ్డి, లక్ష్మారెడ్డి, గడ్డం వెంకటేష్, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు గుండె నాగార్జున బాబు, బంద్యాల శంకర్ రెడ్డి, రావుల మల్లేష్, సంపత్ రెడ్డి, గణేష్ సహా పలువురు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించండి

**వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు**

**శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్**

**వికారాబాద్ రూరల్ ఏప్రిల్ 29 (జనం సాక్షి)**

చెవల పార్లమెంట్ అభ్యర్థి రెడ్డి ని అధిక మెజారిటీతో గెలిపించాలని వికారాబాద్ నియోజకవర్గం అన్నారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా దారూర్ మండల కేంద్రంలో నిర్వహించిన రోడ్ షో కార్నర్ మీటింగ్ లో వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..గత పది సంవత్సరాల నుండి బిజెపి



ప్రభుత్వం ప్రజలకు చేసింది ఏమీ లేదని, నరేంద్ర మోడీ నయవంచకుడని, మోడీ మాట విని బిజెపికి ఓటు వస్తే మన జీవితాలను కోల్పోవాల్సి వస్తుందనిఅన్నారు. నన్ను గెలిపించినట్లే కమిట్మెంట్‌తో పనిచేసే రంజిత్ రెడ్డిని కూడా అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ, పార్లమెంట్ ఎన్నికల వికారాబాద్ నియోజకవర్గ కోఆర్డినేటర్ యాదవ్ రెడ్డి, చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి రంజిత్ రెడ్డి టిపిసిసి జనరల్ సెక్రెటరీ రఘువీరారెడ్డి, ధరూర్ మండల్ ప్రెసిడెంట్ విజయ భాస్కర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ ముజాఫర్ జిల్లా మైనారిటీ ప్రెసిడెంట్ అయూబ్ అన్సారీ, మాజీ జెడ్పీటిసి రాములు, మాజీ పిఎసిఎస్ చైర్మన్ హనుమంత్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కి ఓటమి భయం : కొండా



**వికారాబాద్, 29 ఏప్రిల్ (జనం సాక్షి) :**

వందేళ్ల చరిత్ర ఉన్న కాంగ్రెస్ పార్టీకి ఓటమి భయం పట్టుకుందన్నారు బీజేపీ చేవెళ్ల అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి. వికారాబాద్ నియోజకవర్గంలోని పూడూరులో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆయన కాంగ్రెస్ పార్టీపై తీవ్ర విమర్శలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో భారతీయ జనతా పార్టీకి, నరేంద్ర మోదీకి వస్తున్న ఆదరణతో కాంగ్రెస్ నాయకులకు నిద్రలు పట్టడం లేదని కొండా విశ్వేశ్వర్ రెడ్డి విమర్శించారు. ఉత్తరప్రదేశ్ లో భారతీయ జనతా పార్టీ ప్రభంజనం ముందు నిలబడలేకనే కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ అమేథీ నియోజకవర్గం నుంచి పారిపోయారని ఆయన ఎద్దేవా చేశారు. ఈసారి ఎన్నికల్లో హిందువులంతా ఏకమై భారతీయ జనతాపార్టీకి, నరేంద్రమోదీకి పట్టం కట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అందుకే రాహుల్ గాంధీ ముస్లిం, మైనార్టీల ఓట్లు అధికంగా ఉన్న కేరళలోని వయనాడ్ కు పారిపోయాడని కొండా విశ్వేశ్వర్ రెడ్డి విమర్శించారు. చేవెళ్లలోనూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డి ముస్లిం ఓట్లను అడ్డం పెట్టుకొని గెలవాలని చూస్తున్నారని ఆయన ఆరోపించారు. ఎవరెన్ని కుట్రలు చేసినా చేవెళ్ల గడ్డపై కాషాయ జెండాను ఎగురవేయడం ఖాయమని కొండా విశ్వేశ్వర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ ప్రచారం కార్యక్రమంలో వికారాబాద్ బీజేపీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి అనుచరులు పాల్గొన్నారు.



## రంజిత్ రెడ్డి పోటీనే కాదు:కొండా

**హైదరాబాద్/పరిగి, 29 ఏప్రిల్ (జనం సాక్షి)**

సార్వత్రిక ఎన్నికల్లో తనకు కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డి పోటీనే కాదన్నారు బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి. పరిగిలో ఏర్పాటు చేసిన భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డి ఎన్నికల్లో తనకు ఏమాత్రం పోటీ ఇవ్వలేదని అన్నారు. ఎన్నికల్లో తాను 3 లక్షల మెజారిటీతో గెలుపొందుతానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. గత ఐదేళ్లలో రంజిత్ రెడ్డి ఎంపీ పదవీని అడ్డు పెట్టుకొని దాణా స్కాం, కోడిగుడ్ల స్కామ్ లో కోట్ల సంపాదించారని కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆరోపించారు. తన రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం హిందువులు పవిత్రంగా భావించే హనుమాన్ ఆలయాన్ని కూలగొట్టిన నీచమైన చరిత్ర రంజిత్ రెడ్డి అని ఆయన విమర్శించారు. రంజిత్ రెడ్డి లాంటి వ్యాపారులకు చేవెళ్ల ప్రజలు ఈ ఎన్నికల్లో తప్పకుండా గుణపాఠం చెబుతారని విశ్వేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ వ్యాప్తంగా కూడా భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలవ బోతున్నారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. సుమారు 12 స్థానాల్లో బిజెపి పార్లమెంట్ అభ్యర్థులు ఘన విజయం సాధిస్తారన్నారు. ఈ సమావేశంలో బిజెపి పరిగి నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హుడా రోడ్డులో హెూప్ ఫౌండేషన్ ఆద్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 29 (జనం సాక్షి) :**

శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ డివిజన్ పరిధి హుడా కాలనీ రోడ్డులో హెూప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం చలివేంద్రం ఏర్పాటయ్యింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చైర్మన్ కొండా విజయ్ కుమార్ చలివేంద్రాన్ని తన చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం మొదటి రోజులో భాగంగా ప్రయాణికులకు, స్థానిక ప్రజలకు మజ్జిగను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో విజయ్ కుమార్ మాట్లాడుతూ గతంలో కంటే అధికంగా ఎండాకాలం ఎండలు మండిపోతున్నాయని, ప్రజలు ఎంతో జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఉదయమునుండే ఎనిమిది సూర్యుడి ప్రభావం కనిపిస్తుండడంతో ఉదయం 9 గంటల వరకే బయట తిరగలేని పరిస్థితి నెలకొంది అన్నారు. ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, వడదెబ్బతో ప్రమాదాలు పొంచి ఉన్నాయని కొండా విజయ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు రాదేశాం అగర్వాల్, ప్రేమ్ చంద్ జైన్, రాజేష్ జైన్, అనిల్ జైన్, సురేష్ చౌదరి, సునీల్ జైన్, నక్క శ్రీను, విజయ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ సమక్షంలో భారాసలోకి మాజీ మేయర వర్గం

**రాజేంద్రనగర్, ఏప్రిల్ 29 (జనం సాక్షి)**



బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ లో మేయర్ పీఠం కోసం అవిశ్వాస తీర్మానం పెట్టక ముందు, పెట్టిన తర్వాత పార్టీ మార్పుపై మేయర్ డిప్యూటీ మేయర్ వైరి వర్గాలు దోబూచులాటగా సాగుతున్నాయి. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్‌కు నమ్మిన బంటుగా ఉన్న మేయర్ బుర్ర మహేందర్ గౌడ్ అధికార మేయర్ పీఠం దక్కించుకోవాలని గత మార్చి 4న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం తెలిసిందే, ఇక డిప్యూటీ మేయర్ ఆధ్వర్యంలో అప్పుడు 16 మంది భారాస, కాంగ్రెస్ బిజెపి కార్పొరేటర్లు అవిశ్వాస తీర్మానం పెట్టి నెగ్గారు. దీంతో కాంగ్రెస్ పార్టీలో చేరిన మేయర్ వర్గం కార్పొరేటర్లు పద్మావతి పాపయ్య యాదవ్, శ్రీలత సురేష్ గౌడ్, సాగర్ గౌడ్, మాజీ మేయర్ బుర్ర మహేందర్ గౌడ్ లు తిరిగి సోమవారం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అధ్యక్షతన కార్పొరేషన్ నుండి పెద్ద ఎత్తున ముఖ్య నాయకులతో భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. దీంతో కార్పొరేషన్‌లో మేయర్, డిప్యూటీ మేయర్ పార్టీల మార్పుపై ప్రజలు అయోమయం చెందుతున్నారు.



## చేవెళ్ల భారాస అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ని గెలిపిద్దాం

**రాజేంద్రనగర్ ఏప్రిల్ 29 (జనం సాక్షి)**

రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షులు పోరెడ్డి ధర్మారెడ్డి ఆధ్వర్యంలో కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, నాగేష్, స్వామి గౌడ్‌లు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం పోరెడ్డి ధర్మారెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ కేసీఆర్, దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేసిన ఘనత కెసిఆర్ దే అని తెలంగాణ అభివృద్ధి కేసీఆర్ తోనే సాధ్యమన్నారు. కెసిఆర్ చేసిన అభివృద్ధి ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను పార్టీ కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి మాజీ ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలు మర్చిపోలేరని తిరిగి అభివృద్ధి జరగాలంటే బారాసా అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఏరియా అధ్యక్షులు ప్రీతం కుమార్, వి.నవీన్ కుమార్, సుబ్బారావు, బిటి శ్రీనివాస్, సుల్తానా, సుజాత, ఉమా రెడ్డి సత్య, శ్రీనివాస్, యాదమ్మ యాదవ్, బండ్ల నరేందర్, దేవదాస్, యశోద, మంజుల శ్రవణ్ పాల్గొని నివాళులర్పించారు.



## ఈటల రాజేందర్ గెలుపే లక్ష్యంగా పనిచేస్తున్న కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి

**ఎల్బీనగర్, ఏప్రిల్ 29 (జనం సాక్షి)**

హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి గారు నేడు డివిజన్‌లోని బూత్ వైస్‌గా ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. గడప గడపకు తిరుగుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలను వారు ప్రజలకు వివరించారు. కేంద్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలుపరుస్తుందని, కరోనా సమయం నుండి నేటి వరకు ప్రతి ఒక్కరికి ఉచిత రేషన్ బియ్యం పంపిణీ చేసిన ఘనత నరేంద్ర మోడీ దని వారు ప్రజలకు వివరించారు. కేంద్రంలో మరోసారి భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఏర్పడాలంటే మల్కాజ్గిరి అభ్యర్థి ఈటెల రాజేందర్‌కి ప్రతి ఒక్కరూ కమలం పువ్వు గుర్తుకే ఓటు వేయాలని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి పార్లమెంట్ జాయింట్ బండారి భాస్కర్, పోలింగ్ బూత్ అధ్యక్షులు ప్రవీణ్, సాయి, మహేందర్, భారత్ తదితరులు పాల్గొన్నారు.